జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 10 | జూన్ | 2025 ◆ పేజీలు : 4

## బీఏలో సీటు సాధించిన విద్యార్థినికి చెక్కు అందజేత



**భద్రాచలం, జూన్ 9(ప్రజాజ్యోతి ):** అశ్వారావుపేట మండలం బండారుగుంపు గ్రామానికి చెందిన వైశాలిరెడ్డి యూనివర్సిటీ పోస్టు గ్రాడ్యుయేషన్ సికింద్రాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ కళాశాలలో బీఏ సీటు సాధించింది. బీఏ కోర్సు చదవడానికి హాస్టల్ ఫీజు మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం చదవడానికి ఐటీడీఏ ద్వారా ప్రోత్సాహకంగా విడతల వారీగా చెల్లించడం జరిగిందని, సెకండియర్ కోర్సు పూర్తికావడంతో సోమవారం ఐటీడీఏ పీవో రాహుల్ ఐటీడీఏ సమావేశ మందిరంలో ఆ విద్యార్థినికి హాస్టల్ ఫీజు రూ.19,280 చెక్కును తల్లిదండ్రుల సమక్షంలో

మిగతా 2 లో...

- రాష్ట్ర పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)
- పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి
- సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి
- జూన్ 12న పండగ వాతావరణం లో పాఠశాలల పున ప్రారంభం చేయాలి
- బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క






# నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలి.

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 9, ప్రజాజ్యోతి:** నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ,సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు

మిగతా 2 లో...



# మారనున్న" పేట" రూపురేఖలు

**సమీక్ష కార్యక్రమంలో ఎమ్ఎల్ఏ జారే ఆది నారాయణ**

- సమీక్షించుకుందాం.... సమగ్రంగా అభివృద్ధి చేసుకుందాం
- జెండాలు వేరైనా అజెండా మాత్రం అభివృద్దే
- పదవులు శాశ్వతం కాదు పనులే శాశ్వతం
- మున్సిపాలిటీ పరిధిలో త్వరలోనే రూ.15 కోట్లతో అభివృద్ధి పనులు
- మన మున్సిపాలిటీ అభివృద్ధి, వార్డులపై



**అశ్వారావుపేట, జూన్ 09, ప్రజాజ్యోతి:** నియోజకవర్గ కేంద్రం మున్సిపాలిటీగా మారిన నేపథ్యంలో అభివృద్ధిపై పార్టీలకతీతంగా సమీక్షించుకుంటూ సమగ్రంగా అభివృద్ధి చేసుకుందామని జండాలు వేరైనా అజెండా మాత్రం అభివృద్దేనని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆది నారాయణ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని సత్య సాయిబాబా కల్యాణ మండపంలో మన మున్సిపాలిటీ మన అభివృద్ధి , వార్డుల విభజనపై పలు పార్టీల నాయకులు, ప్రజలు, అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో ప్రతిఒక్కరితో కలిసి సమీక్షించుకుంటూ ముందుకు వెళదామని ఏకాపక్ష నిర్ణయాలు ఉండవన్నారు. పదవులు శాశ్వతం కాదని అభివృద్ధి పనులే శాశ్వతం అని అవకాశం ఇచ్చిన ప్రజల కోసం ఎప్పటికీ గుర్తుండిపోయే పనులను చేసుకుందామన్నారు. గ్రామపంచాయతీ స్థాయి నుండి మున్సిపాలిటీగా మారిన తర్వాత టెక్నికల్ గా కొన్ని సమస్యలు వచ్చాయని, ఇంక ఇప్పుడు ఆ ఇబ్బందులు ఉండవన్నారు. మున్సిపాలిటీకి రూ.15 కోట్లు వచ్చాయని అందరి సహకారంతో అభివృద్ధి చేసుకుందామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో రూ. 5.70 కోట్లుతో మినీ స్టేడియం,

మిగతా 2 లో...

## బీఏలో సీటు సాధించిన విద్యార్థినికి చెక్కు అందజేత

(మొదటి పేజీ తరువాయి...)
అందజేశారు. చదువులో మరింత ప్రతిభ కనబర్చాలని, తల్లిదండ్రులపై భారం పడకుండా చదువును సాగించాలని ఆ విద్యార్థినికి సూచించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో దేవిడ్రాజ్, డీడీ మణెమ్మ, ఈఈ హరీష్, బాలిక తల్లి పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వాలి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ పార్టీ





**చర్ల, జూన్ 09, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతులకు సాగునీరు అందించాలని చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు రైతుల పక్షాన చర్ల తాసిల్దార్ కార్యాలయం ముందు చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మెమోరాండం ఇవ్వడం జరిగిందని తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఖమ్మం జిల్లాకు తరలించుకు పోతున్నారని ఖమ్మం జిల్లాకు సాగునీరు ఇవ్వడం సరైనదే కాని భద్రాది కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి సాగునీరు ఇవ్వకపోవడం మాత్రం దుర్మార్గం అని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మేల్కొని భద్రాద్రి జిల్లాకు సాగునీరు అందించవలసిందిగా రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేస్తామని చెప్పి గ్యారెంటీ కార్డుల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయక పోగా సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నదని విమర్శించారు. ఇకనైనా ఈ ప్రభుత్వం మేల్కొని ఆరు గ్యారెంటీలలోని 420 హామీలు తక్షణమే అమలు చేయవలసిందిగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. 6 గ్యారంటీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ సామాన్య ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సోయం రాజా రావు, మాజీ ఎంపీపీ గీద కోదండ రామయ్య, మండల సీనియర్ నాయకులు సయ్యాద్ అజీజ్, ఎడ్ల రామదాసు, డివిజన్ యువజన నాయకులు కాకి అనిల్, బీసీ సెల్ అధ్యక్షులు గోరంట్ల వేంకటేశ్వరరావు, ఎస్టి సెల్ కార్యదర్శి కారం కన్నారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంబత్తిని రాము, యూత్ మండల అధ్యక్ష కార్యదర్శులు అంబోజి సతీష్, కుప్పల నిరంజన్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు కుప్పల సౌజన్య, యూత్ నాయకులు కట్టం కన్నారావు, తడికల బుల్లెబ్బాయి, మెడబత్తిని గోవర్ధన్, తోటపల్లి సాయి, కోటి శ్రీకాంత్, బట్టా కొమరయ్య, మునిగేలా సాంబ, తడికల చంద్రశేఖర్, గట్టుపల్లి రాజు, కారం రామారావు, గట్టుపల్లీ రామయ్య, మైపా వెంకటేశ్వర్లు, తదితరలు పాల్గొన్నారు.

# నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలి.

(మొదటి పేజీ తరువాయి...)
అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు . కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో జాయిన్ చేయాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా



సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు. అనంతరం సీఎస్ కె.రామకృష్ణా రావు మాట్లాడుతూ, 100 శాతం పిల్లలు బడులలో ఎన్‌రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపాలని సీఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎనరోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగ్గుపర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళలచే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 58 వేల ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేసి, పాఠశాలకు అందించామని తెలిపారు. జిల్లాలో మహిళా సమాఖ్యల ద్వారా పెట్రోల్ బంక్ నిర్వహణకు రామవరం లో 12 గుంటల భూమి గుర్తించామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు మెరుగుపరిచేందుకుగాను బడిబాట కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆయన వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మారనున్న" పేట" రూపురేఖలు

(మొదటి పేజీ తరువాయి...)
రూ.4.30 కోట్లతో ఏకో పార్కు నిర్మాణాలను త్వరలోనే ప్రారంభించుకుందామన్నారు. మున్సిపాలిటీ కార్యాలయాన్ని అద్భుతంగా నిర్మించుకుందామని దొంతికుంట చెరువును కూడా మినీ ట్యాంక్ బండగా రూపొందించుకుందామన్నారు. పోలీస్ స్టేషన్ కు నూతనంగా భవనం నిర్మించుకుందామని, అందుకు స్థలం చూసి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించామన్నారు. ఒక్కొక్కటి రూ.25 లక్షలతో నియోజకవర్గం వ్యాప్తంగా 8 ఓపెన్ జిమ్ లు త్వరలోనే మొదలుకానున్నాయన్నారు. వెజ్, నాన్ వెజ్ మార్కెట్లతో పాటు అన్ని వస్తువులు ఓ చోట దొరికేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అటవీ భూమి రెండు ఎకరాలు తీసుకునేందుకు అనుమతులు కోరామని అందులో వెల్ అండ్ వెల్ మిషనరీ సుమారు రూ.72 లక్షలతో చెత్త నుండి విద్యుత్ తయారు చేసేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో పట్టణాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దుకున్నామన్నారు. మున్సిపాలిటీ కి సంబంధించిన అన్ని విషయాలను డిజిటల్ కి ద్వారా అన్ని పార్టీలకు వివరించాలని మున్సిపల్ కమిషనర్ కు ఎమ్మెల్యే జారే సూచించారు. మున్సిపల్ కమిషనర్ సుజాత మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో మూడు పంచాయతీలను విలీనం చేసుకున్నామని 16,724 ఓట్లను ఒక్కొక్క వార్డుకు 760 ఓట్లు వారీగా 22 వార్డులుగా జీవో నెంబర్ 12ను అనుసరించి నార్త్, ఈస్ట్, సౌత్, వెస్ట్ వచ్చేలా వార్డుల రూపకల్పన జరిగిందన్నారు. మార్పులు చేర్పులు ఉంటే లిఖితపూర్వకంగా తెలపాలని సరిచేసి కలెక్టర్ ముందు పెడతామన్నారు. మున్సిపాలిటీ గ్రౌండ్ వాటర్ మీద ఆధారపడి ఉందని మిషన్ భగీరథ వాటర్ సంపును ఏర్పాటు చేసేందుకు ప్రపోజల్స్ పెట్టి అనుమతులు తీసుకురావడం జరిగిందన్నారు. తద్వారా భవిష్యత్తులో వాటర్ సమస్య లేకుండా చూసుకోవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అమృత పథకంలో భాగంగా కొత్తగా వాటర్ పైప్ లైన్లకు ఎమ్మెల్యే జారే ద్వారా ప్రపోజల్ పెట్టుకుందామని, అనుమతులు వస్తే నీటి సమస్య పూర్తిగా తొలగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, తహసిల్దార్ రామకృష్ణ ,సీఐ పింగళి నాగరాజు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రమేష్, పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మా రాంబాబు, సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ ,మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకవల్లి వీరభద్రరావు, చెన్నకేశవరావు, జూపల్లి ప్రమోద్, సిపిఐ నాయకులు సయ్యద్ సలీం, టిడిపి నాయకులు కట్రం స్వామి దొర, బిజెపి నాయకులు మెట్ట వెంకటేష్, జనసేన నాయకులు దేగల రామచంద్రరావు, కాంగ్రెస్ నాయకులు అల్లాడి వెంకట రామారావు మిండ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధిలో జీవనోపాధి పెంపు కోసమే దరఖాస్తులు చేసుకోవాలి

- గిరిజ దర్బార్ లో ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, జూన్ 9(ప్రజాజ్యోతి ):** గిరిజన దర్బార్ లో స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడం కోసమే దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తులు స్వీకరించబడవని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో పీవో రాహుల్ గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించి మిగిలిన వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ సాధ్యమైనంత త్వరగా అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా ప్రత్యేక చొరవ చూపాలని యూనిట్ అధికారులను ఆదేశించారు. గిరిజనులు పెట్టుకున్న అర్జీల్లో పోడు భూములు, వ్యక్తిగత, భూ సమస్యలు, గిరిజన గురుకులాల్లో ఇంటర్మీడియట్, ఐదవతరగతిలో సీట్లు ఇప్పించడం, గిరిజన వికాసం ద్వారాబోర్లు వేసుకోవడానికి అనుమతి, ట్రైకార్ ద్వారా బోరు, కరెంటు, మోటారు వేసుకోవడానికి అనుమతులు, వితంతు పెన్షన్లు, పోడు పట్టాల పేర్లు మార్పు, కిరాణాషాపులు, ఫ్యాన్సీ స్టోర్లు పెట్టుకునేందుకు రుణాలు, దీర్ఘకాలిక వ్యాధులు, ఉన్నత చదువుకు ఆర్థికసాయం తదితర వాటికి సంబంధించి అర్జీలు గిరిజనులు సమర్పించారు. గిరిజనులు సమర్పించిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో డేవిడ్గాజ్, డీడీ మణెమ్మ, ఎస్ఓసీ రవీంద్రనాధ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఎస్వో భాస్కరన్, ఏవో సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, డీటీఆర్సఆర్ లక్ష్మి నారాయణ, ఎఫ్ఎసీ ఉదయ్కుమార్, పీవీటీజీ అధికారి మణిధర్, మేనేజర్ ఆదినారాయణ, ఐసీడీఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, ఇతర శాఖల సిబ్బంది బార్గవి, జోగారావు, చలపతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నా మరిదిని అకారణంగా చంపేశారు :కణితి సౌజన్య



**భద్రాచలం జూన్ 9 (ప్రజాజ్యోతి ):** తన మరిదిని కులం పేరుతో దూషించి అకారణంగా చంపేశారని కణితి సౌజన్య ఆరోపించారు. సోమవారం స్థానిక తెలంగాణ టూరిజం హోటల్లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ శనివారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో, సుమారు 16 మంది దాకా కత్తులు, రాడ్లతో తన కళ్ల ఎదుటే తన మరిది కణితి సతీష్ ను అతి దారుణంగా చంపేశారని కన్నీళ్ళపర్యంతమయ్యారు. అంతేకాక ఇంతలా పొడుస్తున్న వీడి చావడం లేదు రా అంటూ, హత్య చేస్తున్న దృశ్యాన్ని నన్ను చూడమంటూ బలవంతం చేశారని, తన మరిదిని చంపిన వారందరిపై కేసు నమోదు చేసి శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. అదే సమయంలో తన భర్త రమణను కొంతమంది అతి దారుణంగా కొట్టారని అన్నారు. తన మరది మృతికి టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు కూడా ఉన్నాడని తెలిపారు. గతంలో పట్టణంలోని పెట్రోల్ బంక్ వద్ద జరిగిన గొడవలో, వెంకటరెడ్డి పేట లో యువకుని హత్యలో, ఎంపీటీసీ బాలకృష్ణ హత్యలో వీరి ప్రమేయం ఉందని తెలిపారు. అనంతరం ఆదివాసి గిరిజన సంఘం నాయకుడు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజన చట్టాలను రక్షించడంలో అధికారులు విఫలమవుతున్నారని, గిరిజనులు రక్షించడంలో కూడా విఫలమవుతున్నారని విమర్శించారు. అరగంట సేపు జరిగిన ఈ హత్యను, పోలీసులు ఎందుకు ఆపలేకపోయారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంపై ఏ భద్రాచలం ఏఎస్పి, జిల్లా ఎస్పీ స్పందించి నిందితులను అరెస్టు చేయాలని కోరారు. అనంతరం మరో ఆదివాసీ నాయకుడు తెల్లం నరేష్ మాట్లాడుతూ ఈ విషయంపై మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అలాగే మంగళవారం జిల్లా ఎస్పీని కలిసి ఈ విషయంపై నిందితులను వెంటనే అరెస్టు చేయవలసిందిగా కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం సాగుకు సన్నద్ధం

- రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలి : అఖిల భారత రైతు కూలీ సంఘం



**టేకులపల్లి,జూన్09, ప్రజాజ్యోతి:** తొలకరి పలకరించగానే పంటలను సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. వానాకా లం పంటలను ముందస్తుగానే సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు.అందుకే సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని కోరుతూ సోమవారం టేకులపల్లి మండల తహశీల్దార్ కి అఖిల భారత రైతు కూలీ సంఘం మండల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఎట్టి. నరసింహారావు మండల నాయకులు,రాంచందర్ మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది కానుక ఇప్పటికే అనేక రకరకాల విత్తనాలు,ఎరువుల కంపెనీలు పుట్టుకొస్తున్నాయి వీటి ద్వారా అనేక ఇబ్బందులు పడుతున్నా రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికే మార్కెట్లో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులతో దళారులు వచ్చి రైతులను మోసం చేస్తున్నారు. విత్తనాలు,ఎరువులపై కార్పొరేట్ బహుళ జాతి సంస్థల గుత్తాధిపత్యం భారతదేశంలో వ్యవసాయ రంగానికి పెను ముప్పుగా తయారైంది.కార్పొరేట్ నుండి వ్యవసాయ రంగానికి కాపాడుకుందాం రైతాంగ రక్షణ కై అఖిల భారత రైతు కూలీ సంఘం ఇచ్చే పోరాట పిలుపు లో భాగస్వాములు కావాలని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాం. రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియురాష్ట్ర నాయకులు డి. ప్రసాద్,న్యూ డేమెక్రసి మండల కార్యదర్శి కల్తీ. వెంకటేశ్వర్లు,వెంకట్రామ్,రాజు సజన్, నర్సింగ్,ధారవత్. భీక్య, పడిత్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 10 కేజీల బెల్లం, 02 కేజీల పటిక, 05 లీటర్ల నాటుసారా పట్టివేత

- బజాజ్ CT బైక్ స్వాధీనం.. ఇద్దరి అరెస్ట్



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 09, ప్రజాజ్యోతి :**నాటుసారా రవాణా సమాచారం మేరకు హేమచంద్రపురం వద్ద వాహన తనిఖీలు నిర్వహించిన కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం ద్విచక్ర వాహనంలో తరలిస్తున్న (10) కేజీల బెల్లం, (02) కేజీల పటిక, (05) లీటర్ల నాటుసారాయి పట్టుకుని ఇద్దరి మీద కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి బెల్లం, పటిక, నాటుసారా, వాహనం స్వాధీనం చేసుకు న్నట్లు డిటిఎఫ్ ఎస్ ఐ గౌతమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది రామ కృష్ణగౌడ్, హాబీబ్ పాషా, గురవయ్య, వెంకట నారాయణ, సుమెంత్, శ్రావణి పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు ద్వారా నీరందించండి

- సీతారామ ప్రాజెక్టు రిడిజైన్ చేసి రైతులకు నీళ్లు అందివ్వాలి
- ఎమ్మార్వో ఆఫీస్ ముందు బిఆర్ఎస్ నాయకులు ధర్నా





**టేకులపల్లి,జూన్09,ప్రజాజ్యోతి:**సీతారామ ప్రాజెక్టు ను రీ డిజైన్ చేసి తద్వారా పంట భూములకు నీరందించి ప్రభుత్వం ఆదుకోవాలని వరప్రసాద్ అన్నారు. టేకులపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బొమ్మర్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం బిఆర్ఎస్ మండల నాయకులతో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎమ్మార్వో వీరభద్రంకు వినతి పత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ బంజర పడ్డ బీడు భూములకు సీతారామ ప్రాజెక్టు రీ డిజైన్ చేసి ప్రతి ఎకరానికి సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని లేనిచో పెద్ద ఎత్తున రాస్తాకో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్కినేని సురేందర్ రావు, బానోత్ కిషన్ నాయక్, పులిసింగి నాయక్, భూక్యరాజా నాయక్,చీమల సత్యనారాయణ, ముచ్చ జయరాజు,లక్పతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ దౌర్జన్యాలను ఎదిరించిన వీర యోధుడు బిర్సా ముండా

- 125వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన




**భద్రాచలం టౌన్, జూన్ 9(ప్రజాజ్యోతి) :** భద్రాచలం పట్టణం లో బిర్సా ముండా 125 వ వర్ధంతి ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు కుంజా రమాదేవి మహా జన సమితి రాష్ట్ర మహిళా కన్వీనర్ కంగాల రమణకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిర్సా ముండా యొక్క నాయకత్వం, అతి చిన్న వయసులో చేసిన గిరిజన ఉద్యమ సారధ్యన్నీ స్మరించుకున్నారు. 19వ శతాబ్దపు చివరి రోజుల్లో, నేటి బీహార్, ఝార్ఖండ్ ఆటవి ప్రాంతాల్లో, బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడని, 22 ఏళ్ల వయసు 1897 లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించి బ్రిటిషర్లును గడగడ లాడించిన యోధుడినీ గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఆదివాసీల కోసం పోరాటం చేసిన యోధులను ఎవరు కూడా మర్చిపోకుండా వారి ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకొని ముందు తరాలకు ఉద్యమ స్ఫూర్తిని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమానికి మంజుల, కృష్ణవేణి, వేణి, దీపిక, దుర్గారా వు, కనక ,కామాక్షి, ఆదిలక్షి , దుర్గ, దేవి, శృతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం: సీఐ సురేష్



**టేకులపల్లి, జూన్ 09,ప్రజాజ్యోతి :** ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగాఅయినప్పటికీ పలువురు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తుంటారు. ఇది కొన్ని సందర్భాల్లో ఇతరులకు ఇబ్బందికరంగా మారుతుంది. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగుతూ పట్టుబడితే పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారనేది తక్కువ మందికే తెలుసని చెప్పాలి. అయితే అలాంటివారికి తెలంగాణ పోలీసులు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని టేకులపల్లి సీఐ సురేశ్ అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపటం కానీ, ఇతర వాహనాలకు ఇబ్బంది కలిగేలా వాహనాలు నడపటం, బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం వంటివి చట్టరీత్యా నేరమని ఆయన హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రజా రవాణాలో మద్యం సేవించడంపై,చిన్న పిల్లలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిరోధించడానికి కూడా వివిధ చట్టాలు నియమాలు ఉన్నాయి. అయినప్పటికీ పలువురు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తుంటారు. ఇది కొన్ని సందర్భాల్లో ఇతరులకు ఇబ్బందికరంగా మారుతుంది. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగుతూ పట్టుబడితే పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారనేది తక్కువ మందికే తెలుసని చెప్పాలి.అయితే అలాంటివారికి పోలీసులు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. వ్యవసాయ క్షేత్రంలో మందు తాగి సీసాలను పగలగొట్టడం వలన రైతు కాళ్లకు, ఎడ్ల కాళ్లకు గుచ్చుకొని ప్రమాద బారిన పడతాయని, ఇక నైనా వ్యవసాయ క్షేత్రంలో మందు తాగడం బంద్ చేయాలని వారు తెలిపారు. మారని ఎడల దొరికిన వారికి చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

## భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ



**భద్రాచలం కల్చరల్ , జూన్ 9(ప్రజాజ్యోతి ) :** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలో మూలవరులకు హైదరాబాద్కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామి వారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి బేడామండపంలో నిత్యకల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, తీర్ధప్రసాదాలు అందజేశారు.

## బీ.ఎల్.ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి






- **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 9, ప్రజా జ్యోతి** బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్–2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15 వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాటను విజయవంతం చేయాలి

- **జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనీనా**



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 9, ప్రజా జ్యోతి** ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరగబోయే "అమ్మ మాట అంగనవాడి బాట కార్యక్రమంలో అంగనవాడి టీచర్ల నుండి సిడిపిఓల వరకు క్షేత్రస్థాయిలో భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనినా కోరారు, సోమవారం క్షేత్రస్థాయి సిబ్బందితో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముందుగా అంగన్వాడి కేంద్రాలను అహలోద కరమైన వాతావరణంలో ఉండే విధంగా చూసుకొని పెరటి తోటలు పచ్చదనంపై శ్రద్ధ పెట్టి మొదటి రోజు వచ్చే పిల్లల తల్లితండ్రులతో అంగన్వాడి కేంద్రాలలో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసుకొని ఫోటో దిగే ధంగా చర్యలు తీసుకోని, కార్పొరేట్ విద్యాసంస్థలకు అతీతంగా విద్యా బోధన అందిస్తున్న విధానం పై తల్లితండ్రులకు అవగాహన కల్పిస్తూ, అంగన్వాడి కేంద్రాల శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు,మూడు సంవత్సరాల పైబడిన పిల్లలను చేర్పించే విధంగా గ్రామ , పట్టణ స్థాయిలో స్వయం సహాయక గ్రూప్ సభ్యులు పిల్లల తల్లితండ్రులచే అవగాహన ర్యాలీలు నిర్వహించాలని, తదుపరి "స్వచ్ అంగనవాడి"లో భాగంగా అంగన్వాడి కేంద్రాలను శుభ్రపరచుకొని అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు పోషక విలు అంగనవాడి కేంద్రాలలో పోషణ వాటికలు ఏర్పాటు చేసి అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహార విలువలు పెంపొందించే విధంగా అవగాహన కల్పించాలని, అంగనవాడి కేంద్రాలలో బోధిస్తున్న పూర్వ ప్రాథమిక విద్యపై తల్లితండ్రులకు వివరిస్తూ అదేవిధంగా క్రీడా నైపుణ్యతతో కూడిన విద్యను ఏ విధంగా అనుసరించాలో తెలియపరచాల్సిన మెటీరియల్ను అంగన్వాడి కేంద్రాలలో ఉండే విధంగా చూసుకుంటూ, గ్రామా పట్టణాలలో ఉన్న ప్రతి ఒక్క అంగనవాడి కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి అట్టి కార్యక్రమానికి పిల్లల యొక్క తల్లితండ్రులు హాజరయ్యే విధంగా చూసుకోవాలని ఈ యొక్క సామూహిక అక్షరాభ్యాసానికి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు ఎవరైతే శారీరకంగా దృఢంగా ఉండి క్రమం తప్పకుండా హాజరవుతూ విద్యాభ్యాసంలో ముందంజలో ఉన్న తల్లితండ్రులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయాలని, అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాలు అయినటువంటి విద్యుత్ సరఫరా నీటి సరఫరా, ప్రీ స్కూల్ కిట్, ఇప్పటికే సిద్ధంగా ఉంచామని, త్రుచా తప్పకుండా అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎత్తు బరువులు క్రమం తప్పకుండా చూస్తూ వారి యొక్క ఆరోగ్యస్థితిగతులు పై తల్లితండ్రులకు వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అప్లికేషన్లలో నమోదు చేస్తూ పోషణ లోపం లేకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్క అంగన్వాడి టీచర్ పై ఉందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన :ఇందిరమ్మ అమృతం" పథకం రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మన జిల్లాలో లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని ఎవరైతే అంగన్వాడి కేంద్రాలలో 14 నుండి 18 సంవత్సరాల మధ్య నమోదైనటువంటి కిశోర బాలికలకు క్రమం తప్పకుండా అందజేస్తూ రక్తహీనత రహిత తెలంగాణ కోసం పాటుపడాలని కోరారు. గర్భిణీలు బాలింతలు చిన్నారులకు అంగనవాడి కేంద్రాలు అందించే పౌష్టికాహారం విలువలు తెలియజేస్తూ అంగన్వాడీ కేంద్రాలలోని వాటిని వినియోగించుకోవడం వల్ల కలిగే లాభాలు తెలియజేస్తూ, విధిగా కిశోర బాలికలకు అనేమియా బారిన పడకుండా వైద్య సిబ్బంది సహకారంతో రక్త పరీక్షలు నిర్వహించాలని, రాష్ట్రంలోనే అత్యధిక ప్రాజెక్టులు కలిగిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కావున అత్యధికంగా మూడు సంవత్సరాల పైబడిన చిన్నారులందరూ అంగన్వాడి కేంద్రాలు హాజరై విధంగా చొరవ తీసుకొని ఆదర్శ జిల్లాగా తీర్చి దిద్దాలని కోరారు. అదేవిధంగా నేడు అనగా 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు అంగనవాడి కేంద్రాలలో నిర్వహించాల్సిన కార్యక్రమ వివరాలు వెల్లడించడం జరిగింది. మొదటి రోజున అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలు, తల్లితండ్రులు సెల్ఫీలు తీసుకునే విధంగా చొరవ తీసుకోవాలని, అంగనవాడి కేంద్ర పరిసరాలలో ఇంకుడు గుంతలతో పాటు పోషణ వాటికలు ఏర్పాటు చేయటం, గ్రామ పట్టణ స్థాయిలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పిల్లల తల్లితండ్రులచే ర్యాలీ నిర్వహించడం, "స్వచ్ అంగనవాడి" లో భాగంగా అంగనవాడి కేంద్రం పరిశుభ్రంగా ఉంచుకొని మౌలిక సదుపాయాలు అన్ని కల్పించాలని, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన కల్పించడం, అంగన్వాడి కేంద్రాలలో బోధించే విద్యా విధానంపై తల్లిదండ్రుల అవగాహన కల్పించడం మన లక్ష్యమని తెలిపారు.

## హామీలు అమలు చేయాల్సిందే

- **6 గ్యారంటీలను అర్హులైన అందరికీ అందించాలి**
- **సంక్షేమ పథకాలలో అధికార పార్టీ నాయకుల పెత్తనం ఏంటి.. గోకినేపల్లి ప్రభాకర్ ....అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**అశ్వారావుపేట, జూన్ 09, ప్రజాజ్యోతి:** ఎన్నికల సమయంలో 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినేపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు వంద మంది వ్యవసాయ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించి సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గోగినేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ .12వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులైన పేద వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇంటిస్థలాలు, హామీల అమలుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టరీతిన వ్యవహరిస్తున్నారని, అర్హులకు కాకుండా అనర్హులకు పథకాలను కట్టబెడుతున్నారన్నారు. నమ్మి ఓటేసిన పేద ప్రజలను మోసం చేయటం సరికాదని, ఎప్పటికైనా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు ,అఖిల భారత ఐక్య సంఘం మండల కార్యదర్శి గొంది లక్ష్మణ రావు, పార్టీ నాయకులు మడకం రామకృష్ణ, పెనువెల్లి, మంగ జగ్గయ్య, పాల్గొన్నారు.

